జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
ఆదివారం | 5 | జనవరి | 2025 ◆ పేజీలు : 7



## ప్రజలందరి భాగస్వామ్యంతో నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం..

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



2లో...






# రహదారుల భద్రత మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలి..

**నిర్మల్ అర్బన్ జనవరి 4 (ప్రజా జ్యోతి)**

రహదారుల భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదు నుంచి రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ అధికారులతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లు, ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రహదారుల భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా ప్రజలందరికీ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థి దశ నుంచే అవగహణ కలిగి ఉండేలా పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తించి, తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో విద్యార్థులచే అవగహణ ర్యాలీలు చేపట్టాలని తెలిపారు. అనుకోని విధంగా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం నివారించేందుకై ఆసుపత్రులకు, అంబులెన్సులకు మద్య ప్రత్యేక లింకేజీని ఏర్పాటు చేయాలని తెలిపారు. మాసోత్సవాలకే పరిమితం కాకుండా, నిరంతరం ఈ కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రదేశాల్లో హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో అవగహన

మిగతా 2లో...

# ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్**

**సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదా లు, గంజాయి వల్ల కలిగే అన ర్థాలపై అవగాహన**

**ఇచ్చోడ మండలం సిరిచెల్మ లో మెగా వైద్యశిబిరం**

**రోటరీ క్లబ్ హైదరాబాద్ సహ కారంతో 2 వేల దుప్పట్ల పంపి ణీ**

**హాజరైన 15 నిష్ణాతులైన రి మ్స్ డాక్టర్లు**

**పాల్గొన్న ఇచ్చోడ, సిరికొండ మండలాల12 గ్రామాల ప్రజ లు, ఆదివాసీలు**



2లో...

# కోర్టు విధులు నిర్వర్తించే పోలీసుల బాధ్యత కీలకం

**రామగుండం పోలీస్ కమిషనర్**

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 4: ప్రజా జ్యోతి**



ఎం. శ్రీనివాస్ కోర్టు విధులు నిర్వర్తించే పోలీసుల బాధ్యత అత్యంత కీలకమైనదని రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైసెన్స్ అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులలో అండర్ ట్రయల్ ఖైదీలను జైలు నుండి పోలీస్ ఎస్కార్ట్ ద్వారా జాగ్రత్తలు తీసుకొని జైల్ అధికారులకు, కోర్టులకు ప్రవేశ పెట్టడం కోర్టు డ్యూటీ పోలీసుల బాధ్యత కీలకమైంది అన్నారు. అదేవిధంగా నీరసులకు శిక్ష పడే విధంగా సాక్షులను ప్రవేశ పెట్టి ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సూచనలు చేశారు. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులకు అవగాహన కల్పించి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రతి కేసులో పూర్తిస్థాయిలో విచారణ జరిపి

మిగతా 2లో...

## ప్రజలందరి భాగస్వామ్యంతో నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం.



*నిర్మల్ అర్బన్ జనవరి 04 (ప్రజాజ్యోతి )*

నిర్మల్ ఉత్సవాలను ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. స్టాళ్ళు, వేదిక, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నూతన సంవత్సరంలో నూతనంగా నిర్వహిస్తున్న నిర్మల్ ఉత్సవాలను ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని అన్నారు. రేపటి నుండి (ఆదివారం) ఈ నెల 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నిర్మల్ ఉత్సవాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎన్టీఆర్ స్టేడియంలో వేరువేరుగా ప్రవేశము, నిష్క్రమనం ఏర్పాట్లు చేయాలనీ వాహనాల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్ ఏర్పాటు చేయాలనీ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిర్మల్ ఉత్సవాలను సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షించాలన్నారు. విద్యుత్, ఫైర్ సిబ్బంది నిరంతరం అప్రమంతంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నిరంతరం కార్యక్రమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిర్మల్ ఉత్సవాలు, ఐ లవ్ నిర్మల్ వంటి సెల్ఫీ పాయింట్ లను ఏర్పాటు చేయాలనీ అన్నారు. శాఖల వారీగా అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించే ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి , డీఈఓ పి. రామారావు ఆర్ అండ్ బి ఈ ఈ అశోక్ కుమార్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిరిచెల్మలో పోలీసుల మెగా మెడికల్ క్యాంపు

*ఇచ్చోడ రూరల్ జనవరి 4, (ప్రజాజ్యోతి )*



అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని సిరిచెల్మ గ్రామంలో అదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శనివారం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎ స్పీ గౌష్ఆలం, ఏఎస్పి.కాజల్ సింగ్, డిఎస్పి సిహెచ్ నాగేందర్, సైబర్ క్రైమ్ డిఎస్పి హసీబుల్లా హాజరై మెడికల్ క్యాంప్ ప్రారంభించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో రోటరీ క్లబ్ హైదరాబాద్ చే వృద్ధులకు చద్దర్ల పంపిణీ చేశారు. రిమ్స్ లో పనిచేస్తున్న వివిధ విభాగాల 12 మంది డాక్టర్లు పరీక్షించి మందులకు సిఫార్సు చేశారు. సిరిచెల్మ పరిసర ప్రాంతాల్లోని సుమారు 20 మారుమూల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ సిరి కొండ, ఇచ్చోడ మండలాల పరిధిలోని గ్రామాల నుండి ఇక్కడ నిర్వహిస్తున్న మెడికల్ శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు రావడం జరిగిందని, ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పై, పోలీసు కళాబృందం, టి ఎస్ ఎస్ కళా బృందం తో కూడా చదువు, ఆరోగ్యం, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాల పై అవగాహన నిర్వహించడం జరిగిందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సిఐ భీమేష్, ఎస్సై తిరుపతి, గుడిహత్నూర్ ఎస్సై మహేందర్, సిరికొండ ఎస్సై శివరాం, నెరడిగొండ ఎస్సై శ్రీకాంత్, ఏ ఎస్ ఐ లు లక్ష్మీనారాయణ చారి, కాత్లె రమేష్, లింబాజి, పోలీసు బృందం, సిరిచెల్మ గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# రహదారుల భద్రత మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలి..

(మొదటి పేజీ తరువాయి...)

కార్యక్రమాలు నిర్వహించి, గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలని తెలిపారు. పోలీసు, రవాణా శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించాలని ఆదేశించారు. ప్రతీ ఒక్క వాహన దారునికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. తరుచూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా అవగహన కల్పించాలన్నారు. ఆటో, లారీ తదితర వాహనాల సంఘాల వారితో సమావేశాలు నిర్వహించి ప్రతీ వాహర చోదకుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. రోడ్లకు మరమ్మత్తులు జరుగుతున్న ప్రదేశాలు, ఇరుకు రోడ్ల వంటి ప్రాం తాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ వాహనానికి వాహన భీమా కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిళ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేందర్, డీఈఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

# కోర్టు విధులు నిర్వర్తించే పోలీసుల బాధ్యత కీలకం

### రామగుండం పోలీస్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి...)

నిబంధనల ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపరచాలని సూచించారు. పెండింగ్ పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని అంతేకాకుండా నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖ పడతాయి అన్నారు. కేసులు విచారణ అనంతరం నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా కన్విక్షన్ రేటును పెంచాలన్నారు. కోర్టులో ఎఫ్ ఐ ఆర్ లను సకాలంలో అందించి కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టులో డిపాజిట్ చేయాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయాలన్నారు. నేరస్తులకు వారెంట్ సామాన్లు సత్వరమే ఎగ్జిక్యూటివ్ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తెలియజేయాలని అన్నారు. కేసుల ట్రావెల్స్ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. కోర్టు పెండింగ్ ట్రియల్ కేసులు వారెంట్ స్ సమాన్లు సి.సి.టి.యన్. యస్ లో (కోర్టు మానిటరింగ్ సిస్టం) లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబీకులకు నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి విధులు బాధ్యతగా నిర్వర్తించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీ.సీ.పీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి రాఘవేంద్రరావు, ఎ.సి.పి ప్రతాప్, సురేంద్ర, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల కోర్టు డ్యూటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి

*ఇచ్చోడ రూరల్ జనవరి 4, (ప్రజాజ్యోతి )*







యువతను చెడగొడుతున్న మహమ్మారి ని, ప్రతీ ఒక్కరూ గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని, ఆదివాసీలు, మారుమూల గ్రామాల ప్రజలు అభివృద్ధి చెందాలని, ఆరోగ్యాలను కాపాడుకుంటూ ఉండాలనే సదుద్దేశంతో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా శనివారం ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ గ్రామం లో మెగా వైద్యశిబిరం తో పాటు శీతాకాలం దృష్ట్యా రెండు వేల దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా గ్రామ ప్రజలు సాంప్రదాయ, డప్పు వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీకి, ఉట్నూర్ ఏఎస్పీకి సాధారణంగా ఆహ్వానం పలికి అంబేద్కర్, కొమరం భీం విగ్రహాలకు పూల మాలలను ధరింపజేసి నివాళులర్పించారు. తదుపరి పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రదర్శించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేసి ప్రోత్సహించారు. పోలీసు కలా జాత బృందం చే గంజాయి వల్ల కలుగు అనార్థాలు, గంజాయి వల్ల యువత పై ప్రభావాలు, రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి చేయు జాగ్రత్తలు, ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ బారిన పడి మోసపోకుండా జాగ్రత్తల పై, తదితర అంశాలపై పాట రూపంలో కలలను ప్రదర్శిస్తూ ప్రజలకు అర్థమయ్యే విధంగా గోండి భాషలో తెలియజేస్తూ అవగాహన కల్పించారు. డిపిఆర్ఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక శాఖ వారి బృందం చే చదువు ప్రాముఖ్యత, ఆరోగ్యం ఆవశ్యకతను ప్రజలకు అర్థమయ్యేలా సులువైన భాషలో పాట రూపం లో అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమం మొదటిలో సైబర్ క్రైమ్ డిఎస్పి హసీబుల్లా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పై పూర్తి అవగాహనను ప్రజలకు కల్పించి చైతన్య పరిచారు. తదుపరి జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ మాట్లాడుతూ గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, గంజాయి పండించడం వల్ల ప్రభుత్వ ప్రయోజనాలు లభించమని తెలియజేశారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలను సేవించడం ద్వారా సమాజంలోని చెడును ప్రారంభించడం జరుగుతుందని దానిని అరికట్టడానికి తల్లి దండ్రులు పెద్దలు కృషిచేయాలని సూచించారు. అదేవిధంగా ఆదివాసి ప్రజలు మారుమూల గ్రామ ప్రజలు వైద్య సేవలను విరివిగా వినియోగించుకుంటూ ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నారు. ఎలాంటి సమస్యలకైనా ప్రభుత్వ అందించే వైద్యశాలలను సంప్రదించాలని చికిత్స తీసుకొని వ్యాధిని నయం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా మెడికల్ క్యాంపు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం లో ఇచ్చోడ, సిరికొండ మండలాలకు చెందిన 12 గ్రామాల ప్రజలు పాల్గొని హైదరాబాద్లోని రోటరీ క్లబ్ సహకారంతో దాదాపు రెండు వేల బ్లాంకెట్లను ఆదివాసి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. శీతాకాలం లో ఈ బ్లాంకెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఇందులో పాల్గొన్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా రిమ్స్ నందు వైద్య సేవలు అందిస్తున్న 15 మంది వైద్యుల బృందం పాల్గొన్నారు. అందులో ముఖ్యంగా గైనకాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, ఇఎన్టి, పీడియాట్రిషన్ లాంటి వైద్య సేవలను అందించారు. ఈ మెగా మెడికల్ క్యాంపు లో దాదాపు 600 మంది ఆదివాసీలు పాల్గొని మెడికల్ క్యాంపు విజయవంతం చేశారు. మెడికల్ క్యాంపులో వైద్య సేవలతో పాటుగా ఉచితంగా మందులను కూడా అందజేశారు. వైద్య సేవలను బ్లాంకెట్ల పంపిణీ అందుకున్న ప్రజలు ఏర్పాటు చేసిన భోజనాన్ని స్వీకరించి తమ సంతోషాన్ని జిల్లా ఎస్పీతో పంచుకొని తిరిగి గ్రామాలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎ ఎస్పీ కాజల్ ఐపీఎస్, మాజీ ఉట్నూర్ డిఎస్పి సిహెచ్ నాగేందర్, సైబర్ క్రైమ్ డిఎస్పి హసిబిల్లా, ఇచ్చోడ సిఐ భీమేష్, ఇచ్చోడ ఎస్సై ఏ తిరుపతి, ఎస్ఐలు శ్రీకాంత్, మహేందర్, రోటరీ క్లబ్ సభ్యులు అనిత, చైత్ర, ఫణిందర్, ఇచ్చోడ, సిరికొండ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు, ప్రముఖులు, వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం మార్కెట్ కమిటీ సభ్యుల నియామకం

*జన్నారం జనవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్)*

జన్నారం మార్కెట్ కమిటీకి ప్రభుత్వం నూతన పాలక మండలి సభ్యులను నియమించింది. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ ఛైర్మన్ గా ఫసివుల్లాతో పాటు మరో 12 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్యే బొజ్జు ఆదివారం మార్కెట్ కమిటీ ఆవరణలో వారితో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

## ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఖాజా గరీబ్ నావాజ్ సందల్



*బెల్లంపల్లి, జనవరి 04(ప్రజాజ్యోతి )*

మంచిర్యాలజిల్లా ;బెల్లంపల్లినియోజకవర్గంలో తాండూర్ మండలంలో పెగడపల్లి రోడ్ లో ఖాన్ ఖయే సుఫియా దర్బార్ లో అజ్మీర్ ఖాజా గరీబ్ నావాజ్ సందల్ మహోత్సవం ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో తేది 6 సోమవారం నాడు ఉదయం ఫాతియా ఖాని మరియు జికర్, తర్వాత కావాలి పోగ్రామ్ మహా అన్న దాన కార్యక్రమం జరుగుతుంది కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు ఈసందర్భంగా ఖాన్ కాయే సుఫియా దర్బార్ పూజారి మరియు సొసైటీ అధ్యక్షులు సుఫీ సమీ ఖాద్రి మాట్లాడుతూ కులాలకు, మతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు మహా అన్నదానం లో పాల్గొవాలని అన్నారు మరియు ముస్లిం అనాధ పిల్లల కోసం మొథెర్స్ పనులు ప్రారంభం అయినాయి కాబట్టి మీ మంచి మనస్సు మీకు తోచినంత సహాయం మరోయు మెటీరియల్ సహాయం చేయగలరు సహాయం చేసే వారు కమిటీ ని సంప్రదించగలరు అని అన్నారు కోశాధికారి రషీద్ ఫోన్ నెంబర్ 9347887811సంప్రదించండి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయ వంతం చేయాలనీ కమిటీ మెంబెర్స్ పిలుపునిచ్చారు.

## జాతీయస్థాయి సెపక్ తాక్రా పోటీలకు విద్యా భారతి పాఠశాల విద్యార్థిని



*బెల్లంపల్లి,జనవరి 04(ప్రజాజ్యోతి )*

మంచిర్యాల జిల్లా:బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం విద్యాభారతి పాఠశాల విద్యార్థిని ఈనెల 10నుంచి 14తారీకు వరకు జరగనున్న జాతీయస్థాయి సెపక్ తక్రా క్రీడా పోటీలకు మండల కేంద్రంలోని శ్రీ స్ఫూర్తి కారుణ్య ఎన్నికైనట్లు పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థి ని అభినందించి 5000 రూపాయల నగదు బహుమతిగా ఇవ్వడం జరిగింది , ఈ కార్యక్రమములో విద్యార్థి తల్లితండ్రులు , ప్రిన్సిపల్ సరోజిని, వ్యాయమ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని విద్యార్థిని అభినందించారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు...



*బెజ్జూర్ జనవరి 4(ప్రజా జ్యోతి ):*

మండలంలోని ఎటిగూడా గ్రామ సమీపంలో శనివారం అంబులెన్స్ ద్విచక్ర వాహనం ఎదురెదుర డి కొట్టడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారువెంటనే 108 లో ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## మంత్రి హామీతో సమ్మె విరమించిన సి ఆర్ టి లు.....



*వాంకిడి, జనవరి 04( ప్రజా జ్యోతి )*

వాంకిడి మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు( సి ఆర్ టీ )మంత్రి సీతక్క హామీతో సమ్మె విరమించారు. 20రోజులుగా సమ్మె చేస్తున్న సి ఆర్ టి ల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి సీతక్క హామీ ఇవ్వడంతో శనివారం నుండి విధుల్లో చేరనున్నారు, ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమమ్ టైం స్కేల్, మినహా మిగతా డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది, ప్రతి నెల ఐదవ తేదీలోగా, మహిళ టీచర్లకు 108 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్ మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని సి ఆర్ టి లు తెలిపారు. నేటినుండి సమ్మె విరమిస్తున్నామని సి ఆర్ టి లు బి తిరుపతి, దివ్య, నవనీత్, శంకర్, స్వప్న, తదితరులు తెలిపారు

## చింతగూడ ఎఫ్ఎస్ఓ సస్పెండ్



*జన్నారం జనవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్)*

జన్నారం మండలంలోని చింతగూడ అటవీశాఖ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మధుకర్నుఅటవీ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారని ఇంచార్జ్ ఎఫ్తార్ సుష్మారావు తెలిపారు. ఈ మేరకు కాలేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. విధులలో నిర్లక్ష్యం వహించడంతో మధుకర్ను సస్పెండ్ చేయడం జరిగిందని ఇంఛార్జ్ ఎస్ఆర్ఆ సుష్మారావు వివరించారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు





## రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్.

*మంచిర్యాల ప్రతినిధి జనవరి 4: ప్రజా జ్యోతి*

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర రహదారులపై నిర్ణీత వేగానికి వందనాలు తూచా తప్పకుండా పాటించాలని ఇందుకోసం సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రహదారులపై ప్రతిరోజు నిఘ ఉంచుతూ అధిక వేగంతో వెళ్లే వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం రామగుండం కమిషనరేట్ లో మూడు స్పీడ్ గన్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2460 కేసులు జరిమానా 25.46.100 పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ పరిధిలో 2460 లతోపాటు జరిమానా రూ 15.57.675లు మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3082 కేసులు, జరిమానా లు రూ.31.73.670నమోదు వివరాలను వెల్లడించారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమిషనరేట్ వ్యాప్తంగా నిత్యం ప్రమాదాలు జరిగే 53 ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా పోలీస్ ఆధ్వర్యంలో పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధిక వేగంతో వెళ్లే వాహనాలను స్పీడ్ గన్స్ ద్వారా గుర్తించి 7047 కేసులు రూ.72.77.445 లక్షల జరిమానా విధించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేసి హైవేలు రద్దీగా ఉండే రాష్ట్ర రహదారులపై కూడా స్పీడ్ గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని అదుపులో తీసుకున్నట్లు వెల్లడించారు. వాహనదారులు అతివేగాన్ని అదుపులో ఉంచుకొని ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు అంతేకాకుండా వాహనదారులకు ప్రతి చోట అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేస్తున్నట్లు తెలిపారు.

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన కంది శ్రీనివాస రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 4, (ప్రజా జ్యోతి )

ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి హైదరాబాద్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ ను కంది శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించారు. అనంతరం కాసేపు నియోజకవర్గ రాజకీయాలు , పరిస్థితులపై చర్చించారు. ప్రధానంగా ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో సోమవారం జరగనున్నపార్లమెంటరీ సమీక్షసమావేశం త్వరలోరానున్నఎన్నికలు , పార్టీ బలోపేతంకోసంతీసుకోవాల్సిన చర్యలు , అనుసరించాల్సిన కార్యాచరణగురించి కంది శ్రీనివాస రెడ్డికి టీపీసీసీ చీఫ్ దిశానిర్దేశం చేసినట్టు సమాచారం.

## డయల్ 100 కు వెంటనే స్పందించిన నిర్మల్ పోలీస్.

నిర్మల్ అర్బన్ జనవరి 4 ( ప్రజా జ్యోతి )



శనివారం ఉదయం తెల్లవారు జామున నిర్మల్ పట్టణ నారాయణరెడ్డి మార్కెట్ లోనిమార్క్స్ మొబైల్ షాపులో దొంగతనానికి ప్రయత్నం చేస్తున్న వ్యక్తిని గమనించిన స్థానికుడు షాప్ యజమానికి కాల్ చేసి చెప్పాడు. దీంతో ఆ యజమాని అప్రమత్తమై 100కు డయల్ చేసి పోలీసులకు సంప్రదించాడు. వెంటనే నిమిషాల్లో పెట్రోలింగ్ పోలీసులతో సహా నూతన అదనపు ఎస్పీ రాజేష్ మీన ఘటన స్థలానికి స్వయంగా చేరుకున్నారు. అనంతరం దొంగను నిమిషాల్లో పట్టుకున్నారు. కాగా నిందితుడు మైనర్ కావడం విశేషం. ప్రశంసించిన ఎస్పీ. ఇటీవల నిర్మల్ జిల్లాకు వచ్చిన అదనపు ఎస్పీ రాజేష్ మీనా, అలాగే ఎస్సై సందీప్, కానిస్టేబుల్ మహేందర్, ప్రవీణ్ లను దొంగను పట్టుకోవడంలో చాకక్యం వహించినందుకు వారిని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్ ఎదుట సర్వశిక్ష ఉద్యోగుల ధర్నా



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 4, (ప్రజా జ్యోతి )

సమగ్ర శిక్షలోని 18 విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, విద్యాశాఖలో విలీనం చేసి పే స్కేల్ అమలు చేయాలని గత 21 రోజులుగా ఉద్యోగులు వివిధ రకాలుగా సమ్మె నిర్వహిస్తున్నారు. శనివారం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయానికి వందలాదిగా తరలివచ్చిన ఉద్యోగులు క్యాంపు ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలని నినాదాలు చేశారు. ఎండలో కింద కూర్చున్న ఉద్యోగులకు ఆఫీస్ సిబ్బంది వాటర్ బాటిళ్ల ద్వారా తాగు నీరు అందించారు. కంది శ్రీనివాస రెడ్డి స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ ఆయనతో ఫోన్ లో మాట్లాడించడంతో ఉద్యోగులు తమ నిరసన విరమించారు.

# ఉచిత ఆరోగ్య సేవలు అందితేనే ప్రయోజనం

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 4, (ప్రజా జ్యోతి )



పేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలందినప్పుడే మేలు జరుగుతుందని ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్ అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ 21 చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఆయన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందకపోవడంతో కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన అన్నారు. వైద్యం కోసం లక్షల్లో ఖర్చవుతుందని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు పెట్టుకుంటే 20, లేదా 30 వేలు ఇస్తున్నారని ఆయన అన్నారు. వైద్య సేవలపై శాసనసభలో ప్రస్తావనకు తెచ్చిన పెంపు లేదని ఆయన అన్నారు. పేదలు సంపాదించుకునే ఆదాయంలో సగానికి పైగా వైద్యం కోసమే ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. వైద్యం కోసం ఆస్పత్రిలో చేరిన వారికి పూర్తి సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆకుల ప్రవీణ్, రఘుపతి, కృష్ణ యాదవ్, శ్రీనివాస్, రాందాస్, దయాకర్, సంజు, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రోకొండ్ల రమేష్ హఠాన్మరణం

### గుండెపోటుతో తీవ్ర స్వస్థత ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

### పలువురు నేతల దిగ్భ్రాంతి

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 4, (ప్రజా జ్యోతి )



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రోకొండ్ల రమేష్ ఆకస్మికంగా మృతి చెందారు. గుండెపోటుకు గురైన రోకొండ్ల రమేష్ ను వెంటనే చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. రోకొండ్ల రమేష్ 1989 లో జైనథ్ మండలంలో మొట్ట మొదటి సారిగా తెలుగుదేశం పార్టీ నుండి ఎంపిపీగా బాధ్యతలు నిర్వహించారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారు. 2022లో రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి జోగు రామన్న ప్రోత్సాహంతో ఆదిలాబాద్ జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. గత టిడిపి ప్రభుత్వంలో జైనథ్ మండల నాయకుడిగా జోగు రామన్న తో కలిసి రోకండ్ల రమేష్ తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు.

### రోకండ్ల రమేష్ మరణం పార్టీకి తీరని లోటు

### మాజీ మంత్రి జోగు రామన్న

బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు రోకండ్ల రమేష్ గుండె పోటుతో శనివారం తుది శ్వాస విడిచారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శనివారం ఆయన చికిత్స పొందుతూ మృతి చెందడంతో పార్టీ శ్రేణులు, రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోకండ్ల రమేష్ అస్వస్థతకు గురి కావడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగురామన్న హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. ఆయన ఆరోగ్యస్థితిగతులను అడిగితెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కాగా చికిత్స పొందుతూ రోకండ్ల రమేష్ మృతి చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున ఆసుపత్రికి చేరుకున్నారు. రోకండ్ల రమేష్ సింగిల్ విండో చైర్మన్ గా, ఎంపీపీగానూ సేవలందించారు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు నేతలు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పని చేస్తూ శ్రేణులకు దిశా నిర్దేశం చేసే ఆయన మృతి తీరని లోటని అన్నారు. మృదు స్వభావిగా, మంచికి మారుపేరుగా నిలిచిన ఆయన మృతితో స్వగ్రామం మాండగడ తో పాటు జి ఎస్ ఎ స్టెట్ లో విషాద చాయలు అలుముకున్నాయి. ఆదివారం ఉదయం రోకండ్ల రమేష్ అంత్యక్రియలను జిఎస్ ఎస్టేట్లో నిర్వహించనున్నారు.

## బోథ్ కరెంట్ సబ్ స్టేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

బోథ్, జనవరి 4 (ప్రజా జ్యోతి )

బోథ్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లోని నూతన మెగా వోల్ట్ ఆంప్ పవర్ ట్రాన్స్ఫార్మర్ పనులను శనివారం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పరిశీలించారు. ముందుగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ క్యాంపు కార్యాలయంలో పలు సమస్యలపై అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా కరెంట్ సబ్ స్టేషన్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సందర్శించారు. ఇటీవల బోథ్ రైతులు కరెంట్ కష్టాలపై ఎమ్మెల్యే ని కలిసి విన్నవించారు. దీంతో ప్రజల సౌకర్యాల దృష్ట్యా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో బోథ్ సబ్ స్టేషన్ లో నిర్మిస్తున్న 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ పనులను పరిశీలించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ సీఈ జె ఆర్ చౌహాన్ తో మాట్లాడినట్లు తెలిపారు. ముఖ్యంగా పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందజేయాలని కోరినట్లు పేర్కొన్నారు. వీరి వెంట పలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

### ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 4, (ప్రజా జ్యోతి )



ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం రాత్రి జన్నారం మండలంలోని ఆశ్రమ పాఠశాల (బాలురు), శనివారం ఉదయం ఉట్నూర్ మండలం ఆశ్రమపాఠశాల (బాలికలు) పిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు 10వ తరగతి విద్యాభోదనం, ఎలా జరుగుతుంది అని 10 వ తరగతి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి సిలబస్ త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొవా లడ్డు, డైట్ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత అరికట్టేల విటమిన్ సి గల టాబ్లెట్ లను అందించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ మరియు స్టాక్ రిజిస్టార్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ డైట్ మెనూ ప్రకారం పోషక విలువలు గల పచ్చి ఆకు కూరగాయల ఆహారాన్ని, మొవా లడ్డు, గుడ్లు, పాలు, రాగి మాల్టా, అందించాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఔషధాల రిజిస్టార్ పరిశీలించి ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఏ మైనా మరమ్మతులు ఉంటే తమకి తెలియజేయాలనీ అన్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న వాంకిడికి ఎమ్మెల్సీ కవిత



**వాంకిడి, జనవరి 04( ప్రజా జ్యోతి )**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ధాబా గ్రామానికి ఈనెల 6వ తేదీ నాడు ఎమ్మెల్సీ కవిత వాంకిడికి పర్యటిస్తున్నారని వాంకిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ అజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించడానికి వస్తున్నారని తెలిపారు, ఎమ్మెల్సీ కవిత విచ్చేసిన తరుణంలో మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు..

## ఆశ్రమ పాఠశాలలో దుప్పట్ల పంపిణీ



**వాంకిడి, జనవరి 04( ప్రజా జ్యోతి )**

వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం రోజు ఏ టి డబ్ల్యూ రమాదేవి దుప్పట్లు పంపిణీ చేశారు, చలి తీవ్రత పెరుగుతున్న క్రమంలో విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో మాట్లాడి, వసతిగృహ సమస్యలను తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం మడవి రమేష్, ఎస్ సి ఆర్ పి యార్మి రాజేశ్వర్, ఇంచార్జ్ హెచ్ఎం మంగ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో పత్తి దగ్ధం

**బెల్లంపల్లి, జనవరి 04(ప్రజాజ్యోతి )**


నెన్నెల మండల కేంద్రంలోని కొనంపేట మాజీ సర్పంచ్ డోలె చిన్నక్క – బాపు ఇంట్లో 25క్వింటల్ల పత్తి నిల్వ చేసి ఉంది ప్రమాధవశత్తు షార్ట్ సర్క్యూట్ తో మంటలు అంటుకున్నాయి. స్థానిక యువకులు చుట్టు పక్కల వారు గమనించి బిందెలతో నీళ్లు పోసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు అయినప్పటికీ ఇంట్లో మంటలు రావడంతో ఫైర్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగా హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొన్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పారు దాదాపు గా 50నుండి 60వేయిల రూపాయల పంట నష్ట పోయినట్లు కుటుంభ సభ్యులు తెలిపారు. అధికారులు నాయకులు స్పందించి పంట నష్ట పరిహారం వచ్చేలా చూడాలని కోరారు.



## భూ కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోని, కౌటాల తాసిల్దార్ పుష్పలత.

### –భూబాధితులకే మెమొలు ఇచ్చారంటూ, దుర్గం శరత్ మండిపాటు.

**కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి 04 (ప్రజాజ్యోతి )**



కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తహసిల్దార్ కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, తాసిల్దార్ పుష్పలతను సస్పెండ్ చేయాలని, జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు పెట్టుకున్నా దుర్గం శరత్ చంద్ర. డిసెంబర్ 16-2024న రాజకీయ నాయకుల అండదండలతో, పలుకుబడులతో, దళితుల భూములను కబ్జాలు చేసుకున్న కొట్రంగి శంకర్, కొట్రంగి జోగాకు అండగా నిలుస్తున్న కౌటాల మండలంలోని తహశీల్దార్ పుష్పలత, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్ లు, దుర్గం శరత్ చంద్ర అయినటువంటి భూబాధితులకే మెమొలు జారీ చేశారు. భూ కబ్జాదారులపై గత మూడు సంవత్సరాల నుండి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, కొమురం భీం జిల్లా కలెక్టర్కు కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల కు తప్పుడు నివేదిక పంపించడానికి రెడీ అవుతున్నారని, కౌటాల మండలంలోని విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ ఆఫీస్ అధికారులపై కౌటాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన తాటి నగర్ గ్రామానికి చెందిన రైతులు, ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అవి కాస్తా ఆ మాటలు బయటికి వస్తున్నాయి. భూ కబ్జాదారుల నుండి ముడుపులు తీసుకొని భూ బాధితులకే మెమొలు జారీ చేస్తున్నారని, ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారనే విషయం ప్రజలకు అర్థం అవుతుందట... తాసిల్దార్ ఆఫీస్ అధికారుల పని కౌటాల మండలంలోని మొగుడ్ దగడ్ శివారులోని సర్వేనెంబర్ 75 పిపి భూమి దుర్గం మల్లయ్య పేరుపై కాస్తులో ఉన్న పానీలు ఉన్నా కూడా, మీ భూమి కాస్తులో లేదంటున్నారని, తాసిల్దార్ కార్యాలయ అధికారులు తాటి నగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి దుర్గం మల్లయ్య ఐదుగుంటల భూమిని డొనేషన్ చేసినారు. అదేవిధంగా గవర్నమెంట్ స్కూలుకు కూడా నాలుగు గుంటల భూమిని విరాలంగా ఇచ్చినారు. దుర్గం మల్లయ్య పేరుమీద కాస్తులో ఉన్న రికార్డులను మాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దుర్గం శరత్ చంద్ర కౌటాల మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో కొట్రంగి జోగా కోడలు కొట్రంగి ప్రతిభ కొన్ని నెలల కిందట జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతిసె విధంగా మాట్లాడినారు. దుర్గం శరత్ చంద్ర జర్నలిస్టుపై దాడి చేయడానికి ప్రయత్నించినారు. జర్నలిస్టులకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కొట్రంగి ప్రతిభపై మా భూమిని కొంత భూమి అమ్మితే రోడ్ సైడ్ ఇండ్లు నిర్మించుకొని ఇంటి వెనకాల ఉన్న భూమిని వెంచర్లు వేసుకొని, కబ్జాలకు పాల్పడినారు. ఆ భూమిని ఆక్రమించుకున్న వారిపై కొట్రంగి జోగా మరియు కొట్రంగి శంకర్లపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని, మాకు న్యాయం చేయలని, కొమురం భీం (ఆసిఫాబాద్ ) జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసి ఉంది. ఆ తేదీ డిసెంబర్ 16-2024న ఈ దరఖాస్తు కాపిని పక్కదోవ పట్టిస్తున్న కౌటాల మండలంలోని తహసిల్దార్ ఆఫీస్ అధికారులు ఈ ఆసిఫాబాద్ జిల్లాలో న్యాయం జరగకుంటే హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర అధికారులకు ఆఫీసులలో కంప్లీట్ పెడతామని హెచ్చరిస్తున్న దుర్గం శరత్ చంద్ర. ఇప్పటికైనా చేసిన తప్పును సరిదిద్దుకొని భూ కబ్జారులపై చర్యలు తీసుకొని భూ బాధితులకు న్యాయం చేయాలి ఈ భూమి సమస్యలపై గత తేదీ అక్టోబర్ 17-2022 నాడు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆఫీసులో దరఖాస్తు పెట్టినారు. దుర్గం మల్లయ్య అదే నెల అక్టోబర్ 09-2022 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆఫీస్ లో కూడా దుర్గం శరత్ చంద్ర దరఖాస్తు పెట్టుకున్నారు నవంబర్ 09-2022తెది నాడు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఐజి పోలీస్ అధికారికి కూడా భూ సమస్యపై దరఖాస్తు పెట్టుకున్నారు. అయినా కూడా ఏ అధికారులు న్యాయం చేయడం లేదు. పోలీస్ అధికారులకు కూడా తప్పుడు నివేదిక పంపిస్తున్న కౌటాల మండలంలోని తాసిల్దార్ ఆఫీస్ అధికారులని దుర్గం శరత్ చంద్ర అన్నారు.

## శ్రీ అక్క కొండ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం నూతన కమిటీ



**కడెం, జనవరి 4 (ప్రజా జ్యోతి ):**

శ్రీ అక్క కొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన నూతన కమిటీ కార్యవర్గంను కరారు చేశారు. దిల్దార్ నగర్, ఎలగడప, సారంగాపూర్, గ్రామాల నుండి ఈ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా అ ధ్యక్షులుగా కొప్పుల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా అత్కాపురం ఆంజనేయులు, ప్రధాన కార్య దర్శిగా తుడిశెట్టి లక్ష్మీరాజం, కోశాధికారిగా మార్కపు లక్ష్మణ్, లతో పాటు 30 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పూజారులు వంశీ శ్రీనివాస్, జగ్గారావు, దేవస్థానం మాజీ అధ్యక్షులు రాజా రమేష్ గౌడ్, కోల శ్రీనివాస్, నర్సింగ్, రమేష్, మేకల రాజారెడ్డి, దాడి శెట్టి శ్రీనివాస్, బయటి పల్లి నర్సయ్య, కుమ్మరి రమేష్, ఆర్మూర్ గంగాధర్, రాజు కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పల్లకి ఊరేగింపులో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 4 జనవరి**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు నిర్వహించిన అయ్యప్ప పల్లకి ఊరేగింపులో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి పల్లకి ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లకి ఎత్తుకొని స్వాములతో కలిసి ఊరేగింపులో భాగమయ్యారు. అడుగడునా పల్లకి ఎత్తుకున్న స్వాముల పాదాలకు బొట్టులు సమర్పిస్తూ ఊరేగింపులలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ అయ్యప్ప ఊరేగింపులో పాల్గొనడం అదృష్టంగా ఉందని తాను కూడా అయ్యప్ప భక్తుడే అని అయ్యప్ప మాల తాను కూడా వేశాడని గుర్తుచేసుకున్నారు. అనంతరం, హనుమాన్ టెంపుల్ వద్ద అన్నదాన కార్యక్రమంలో ప్రసాదం స్వీకరించిన అనంతరం, ప్రవేటు పాఠశాలల పిల్లల కోరిక మేరకు పాఠశాల పిల్లలతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడు కుచాడి శ్రీహరి రావుకు ఆహ్వాన పత్రికా అందజేత

**నిర్మల్ టౌన్ డిసెంబర్, 4 (ప్రజాజ్యోతి )**



నిర్మల్ పట్టణంలోని దేవరకోట దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం 13 రోజున స్వామివారి కళ్యాణం సందర్భంగా శ్రీ దేవర కోట దేవస్థానం ఆలయ చైర్మన్ కొండ శ్రీనివాస్ మరియు నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావులకి ఆహ్వాన పత్రికను అందజేశారు. వీరి వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, దేవరకొట దేవస్థానం ఆలయ డైరెక్టర్లు వడ్నం నరేందర్, ఆరే చిరంజీవి, సంతోష్, జాదవ్ అనిత –భీం రావు, గుల్లే చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**–బోథ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి సంగీత**



*బోథ్, జనవరి 4 (ప్రజా జ్యోతి )*

బోథ్ మండలంలోని గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకులాల జోనల్ అధికారి ఫ్లోరెన్స్ రాణి ,ప్రిన్సిపాల్ జి సంగీత ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి సంగీత వివరాలను తెలుపుతూ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, జనరల్ విద్యార్థులకు ఐదో తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే అర్హత పరీక్షకు ఫిబ్రవరి 1వరకు ఆన్లైన్లో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రవేశం కోసం ప్రస్తుత నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా 6,7,8,9,తరగతుల్లో మిగిలిన సీట్లకు కూడా దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. ఉమ్మడి జిల్లాను యూనిట్ గా చేసుకొని ప్రవేశాలు ఉంటాయని అన్నారు. దరఖాస్తు చేసుకునే వారికి నాలుగు తరగతితో పాటు ఆరు,ఏడు, ఎనిమిది,తొమ్మిది, తరగతి విద్యార్థులకు కూడా అదే రోజు అనగా ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారి వెబ్సైట్ https:/tgswreis.telangana,https:/they.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలి.

## ఘనంగా 216వ లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు



*నిర్మల్ అర్బన్ జనవరి 4 ( ప్రజా జ్యోతి )*

నిర్మల్ కలెక్టరేట్ లో శనివారం అంధుల లిపి సృష్టికర్త లూయి బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు అంధులతో కలిసి అదనపు కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, అంధుల జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. లూయి బ్రెయిలీ బ్రెయిలీ లిపి కనుగొనడంతో అంధులు సైతం విద్య నేర్చుకోగలుగుతున్నారని తెలిపారు. ఆయన చేసిన కృషి వల్లనే అంధులు అనేక రంగాల్లో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. నేడు అంధులు విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడుటకు బ్రెయిలీ లిపియే ముఖ్య కారణమని అన్నారు. అంధులు నిరాశ చెందకుండా, బ్రెయిలీ లిపిని నేర్చుకుని జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయ లక్ష్మి , ఎసిడిపిఓ నాగలక్ష్మి , సిడిపిఓ లు, అంధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో తెలుగు పిజిటి పోస్ట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

*బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 4 జనవరి,*

హత్నూర్ హత్నూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్ వరకు తెలుగు బోధించుటకు తాత్కాలిక పద్ధతిలో ఉపాధ్యాయులు కావలెను .ఎంఏ తెలుగు పూర్తి చేసి బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు, తేదీ, 6/01/2025,నుండి,09/01,2025 వరకు దరఖాస్తులు తీసుకోబడును అని బజార్ హత్నూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వి. సంగీత ఒక ప్రకటనలో తెలిపారు

# రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలి






**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆటో రిక్షా అవగాహన ర్యాలీ**

**రోడ్డు భద్రతా మాసోత్సవాలు పోస్టర్లు ఆవిష్కరణ**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 4,( ప్రజా జ్యోతి )*

రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు.రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శనివారం ఆటో రిక్షా అవగాహన ర్యా లినీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిం చారు.జాతీయ రోడ్డు భద్రత మా సోత్రవాలు సందర్భంగా రవాణా శాఖ ఆదిలాబాద్ లో మూడు కార్యక్రమాలు నిర్వ హించారు. ఉచిత కంటి చూపు పరీక్ష దుర్గం ట్రస్టు ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఆర్టీవో ఆఫీస్ లో 150 మంది డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, స్కూల్ బస్సు డ్రైవ ర్లకు, ట్రావెల్స్ బస్ డ్రైవర్లకు, ట్రాక్టర్ ట్రైలర్ డ్రైవర్లకు ఇతరులకు ఈ కంటి పరీక్షలు నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఉప రవాణా కమిషనర్ పి రవీందర్ కుమార్ చేతుల మీదుగా రోడ్డు భద్రత పోస్టర్లు, స్టిక్కర్స్, బ్యానర్స్ ప్రారంభిం చారు. మధ్యాహ్నం రెండు గంటలకి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర భారీ ఆటో ర్యాలీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా జెం డా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించి ఆటో ర్యాలీ ద్వారా ఎస్ టి యు భవన్ కు కాలీ నడకగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎస్టీ భవన్లో 500 మంది విద్యార్థుల, డ్రైవర్లతో రోడ్డు భ ద్రత అవగాహన సదస్సు ఉద్దే శించి ఉప రవాణా కమిషనర్ కే రవీందర్ కుమార్, డిటిఓ ఎస్ శ్రీనివాస్,ఎంబీఏలు అల్లే శ్రీనివాస్,గట్టు ప్రదీప్, యశ్వంత్ కుమార్, ఏఎంవీ లు హరిచంద్ర కుమార్, విజయ్ కుమార్, ప్రత్యూష విద్యాధర రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు.

### ప్రతిజ్ఞ

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లతో అధికారులు ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. రవాణా నిబంధనలు పాటిస్తామంటూ డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాల నివారణ నా వంతు బాధ్యతను నిర్వహిస్తా ను, హెల్మెట్ ను ధరించడం భా రంగా కాకుండా బాధ్యతగా భా విస్తాను, రోడ్డు భద్రత సూత్రాలను తప్పకుండా పాటిస్తాను, నా కుటుంబ సభ్యులను తోటి వారిని, సహచరులను ఈ ని బంధనలు పాటించే విధంగా చైతన్య పరుస్తానని, ఇదంతా ఈ దేశ పౌరునిగా ప్రమాద ర హిత సమాజాన్ని నెలకొల్పడం లో త్రికరణ శుద్ధిగా నా కర్త వ్యాన్ని కొనసాగిస్తానని ఆత్మ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాను అంటూ వారితో ప్రతిజ్ఞ చేయించా రు.

# ప్రభుత్వ బాలికల పాఠశాల తనిఖీ

**–బోథ్ బాలికల పాఠశాల పరిశీలన**

**–అల్పాహారం కోసం ఎవరైనా దాతలు ముందుకు రావాలి**

**–ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల శ్రద్ధ శభాష్**

**–బోథ్ ప్రత్యేక అధికారి వాజిద్ అలీ**



*బోథ్, జనవరి 4 (ప్రజా జ్యోతి )*

బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను శనివారం ప్రత్యేక అధికారి వాజిద్ అలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాజిద్ అలీ పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. అలాగే అక్కడి విద్యార్థులను బోధిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు పలు ప్రశ్నలను అడిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం విడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు బోధించిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా అర్థం చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు మానసిక స్థైర్యంతో పాటుగా ధైర్యాన్ని ఇవ్వాలని సూచించారు. అలాగే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధన చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన ఆహారాన్ని పరిశీలించారు. అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న క్రమంలో ఎవరైనా దాతలు ఉంటే అల్పాహారం కోసం విరాళాలు అందించాలని కోరారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కుమ్మరి పోశెట్టి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**–సెయింట్ థామస్ స్కూల్లో రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై అవగాహన**

**–రహదారి భద్రత జీవితానికి రక్షణ**

**–నిబంధనలను పాటించాలి ప్రమాదాలను నివారించాలి**

**–డ్రైవింగ్ చేసే సమయంలో ఏకాగ్రత అవసరం**

**–నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి**




*బోథ్, జనవరి 4 (ప్రజా జ్యోతి )*

బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామం వద్దగల సెయింట్ థామస్ పాఠశాలలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. అలాగే డ్రైవింగ్ చేసే సమయంలో ఏకగ్రత ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా వివిధ రకాల రోడ్డు ప్రమాదాలను నివారించుకొనుటకై పాటించాల్సిన నియమ నిబంధనల గురించి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. వారు అవగాహన చేసుకున్న ప్రతి విషయాన్ని తమ తల్లిదండ్రులతో పాటుగా ఇతర వాహనాలను నడిపే పెద్దవారితో పాలు పంచుకొని యాక్సిడెంట్లు నివారణకు తమ వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. సదస్సు నిర్వహణలో సహకరించిన పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆర్టీసీ సిబ్బంది రాజన్న జీ. రాజేశ్వర్ రెడ్డి జి. సాయన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### రోడ్డు భద్రతా ప్రమాణాల పై విస్తృత అవగాహన కల్పించాలి

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష




*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 4, (ప్రజా జ్యోతి )*

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవం ప్రాధాన్యతను గుర్తిస్తూ, ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను నిర్వహించాలని, విద్యార్థులు, చిన్నారులలో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల కేంద్రాలలో ర్యాలీలు చేపట్టాలని అన్నారు. రవాణా, పోలీస్, విద్యాశాఖలు, రోడ్లు – భవనాలు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుపాన్లు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, ప్రాణాంతక వ్యాధులతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల కారణంగా అత్యధికంగా ప్రాణనష్టం సంభవిస్తుందని అన్నారు. ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం అందరూ కలిసికట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా ప్రమాణాల ఆవశ్యకత గురించి పాఠ్యాంశాల్లో పొందుపర్చేలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో మళ్ళీ జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సుల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, నిత్యావసర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడకూడదని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, డిప్యూటి ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రవీందర్ కుమార్, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఆర్ డి ఓ వినోద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ జి. నగేష్



*ఇచ్చోడ రూరల్ జనవరి 4, (ప్రజా జ్యోతి )*

ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన మెడికల్ యజమాని మహేష్ తండ్రి డాక్టర్ పత్తివార్ ప్రభాకర్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఇచ్చోడలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపి తో పాటు తాంసీ మాజీ జెడ్పిటిసి తాటి పెల్లి రాజేశ్వర్, గంగాధర్ సీనియర్ నాయకులు, కనపర్తి చంద్రకాంత్ ,మండల నాయకులు సుభాష్ పాటిల్ హారన్, పి.తులసి రామ్, ఏస్. కృష్ణ కుమార్, అంబేకర్ పాండురంగ్, టెహెరే రమేష్, సుభాష్ ముసలే, టి.గంగాధర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## శిశు మరణాలు జరగకుండా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 4, (ప్రజా జ్యోతి )*

ఇకనుండి శిశు మరణాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని వాటిని నివారించడానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా డి ఎం అండ్ హెచ్ వో ను ఆదేశించారు. 0 నుండి 5 సంవత్సరాల శిశు మరణాలు జరగకుండా నివారించడానికి (ఐఎంఆర్) రేట్ తగ్గించడానికి శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో గత ఏడాది లో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో జరిగిన శిశు మరణాల పై మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లను శిశు మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. శిశు మరణాలు జరగ కుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, నివారించడానికి తగు చర్యలు చేపట్టాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎం అండ్ హెచ్ ఓ, డిప్యూటి డి ఎం అండ్ హెచ్ ఓ, ప్రోగ్రాం ఆఫీసర్, తదితరులు ఉన్నారు. అంతకుముందు అంగన్వాడి టీచర్లు, ఆయాల పదవీ విరమణ, ఆత్మీయ సమ్మేళనం లో శుక్రవారం పిఆర్ టీ యు భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని మెమొంటో, శాలువాలతో సన్మానించారు. అంకితాభావంతో విధులు నిర్వహిస్తే ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పట్టణంలో శనివారం పలువురు అంగన్వాడి టీచర్లు, ఆయాల పదవి విరమణ ఆత్మీయ సమ్మేళనం లో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు, ఆయాల సేవలను కొనియాడుతూ వారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అంగన్వాడి టీచర్ రాధ పదవి విరమణ పొందిన నేపథ్యంలో ఆమెను సత్కరించి అభినందనలు తెలియచేశారు. విధి నిర్వహణలో వారు కనబరిచిన చిత్తశుద్ధిని కొనియాడుతూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు సంద అశోక్, ఐసిడిఎస్ పీడీ సబిత, సంక్షేమ అధికారి నిమిల్కా, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## రేపు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా పార్లమెంటరీ సమావేశం

### డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు

*నిర్మల్ టౌన్ డిసెంబర్, 4(ప్రజాజ్యోతి )*



రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. రేపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్లమెంటరీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్చార్జి దీపాదాస్ మున్షి, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ హాజరవుతారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలపై విశ్లేషణ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ ఉంటుందని తెలిపారు.

## ఆరోగ్య పాఠశాల తో చెడు వ్యసనాలు దూరం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 4, (ప్రజా జ్యోతి )*




ఆదిలాబాద్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమం వల్ల విద్యార్థులలో ఉన్న చెడు వ్యసనాలు దూరం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం మూడవ రివ్యూ మీటింగ్ శనివారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో చేపడుతున్న కార్యక్రమాల వివరాలు వాటి వల్ల కలిగిన ప్రయోజనాలు, 43 పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు స్టూడెంట్ ఛాంపియన్స్ కలెక్టర్ తో నేరుగా పంచుకున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదువుతున్న పెద్ద పిల్లలు ఎవరికైతే గుట్కా, తంబాకు, సిగరెట్ , తాగడం వంటి చెడు వ్యసనాలను మాని వేశాం అని చెప్పారు. అంతేకాకుండా తల్లిదండ్రులలో కూడా ఇలాంటి మార్పు పిల్లలు కోరుతున్నామని చెప్పారు. మోడల్ స్కూల్ గుడిహత్నూర్ కు చెందిన స్టూడెంట్ ఛాంపియన్ 2025 ముగిసే కల్లా మా డాడీ తో చెడు వ్యసనాలు పూర్తిగా మానేయిస్తానని చెప్పారని అన్నారు. జెడ్పి హెచ్ఎస్ సిరిసన్న పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాలను వినూత్నంగా ఆటల ద్వారా కొనసాగిస్తున్నామని, వైకుంఠపాళి లో ఆరోగ్య పాఠశాల సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందుపరిచి తద్వారా పిల్లల తో ఆటలాడించే కార్యక్రమ అంశాలను అవగాహన కల్పిస్తున్నారు. జడ్పి హెచ్ఎస్ తోశం పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అనుసంధానం నుంచి ఆరోగ్య పాఠశాల కార్యక్రమాలతో సహా పాఠ్యాంశాలను కూడా బోధిస్తున్నామని, తద్వారా సమయాన్ని తగ్గించడమే కాకుండా పిల్లలు ఆసక్తికరంగా నేర్చుకుంటున్నారని, పాఠశాల హెచ్ఎం గోపాల్ సింగ్ తిలావత్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సంతోష్ పేర్కొన్నారు. అనంతరం స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ ప్రణీత, ఆరోగ్య పాఠశాల అనుసంధానకర్త అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడ్డ నిందితుడి అరెస్ట్

### –పది వేల రూపాయల స్వాధీనం

### –బోథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్

*బోథ్, జనవరి 4 (ప్రజా జ్యోతి )*

బోథ్ మండల కేంద్రంలోని ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నిందితుడు సి సి ఎల్ చిల్డ్రన్ ఇన్ కన్ఫ్లిక్ట్ విత్ లా (16) ను అరెస్టు చేసినట్లు ఎస్సై ఎల్. ప్రవీణ్ కుమార్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బోథ్ బస్టాండ్ సమీపంలోని సూర్యవంశీ ఉలాజి అనే వ్యక్తి ఈనెల 2వ తేదీన తన పొలం పనుల కోసమని తన ఇంటికి తాళం వేసి వెళ్ళాడు. కాగా మధ్యాహ్నం 3 గంటల సమయంలో పొలం పనులు ముగించుకొని ఇంటికి రాగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. తన ప్యాంటు జేబులో ఉంచిన రూ.10 వేల నగదు సైతం లేకపోవడంతో దొంగతనం జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా బాధితుడు ఇంటిపై అమర్చిన సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితున్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మైనర్ బాలుడిని జువైనల్ హోమ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.